(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 232 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 01-06 - 2026 పేజీలు : 6 Digital Edition

## ఉద్యోగులకు హెల్త్ స్కీమ్..

# ఈ నెల నుంచే!

నేడు ఈహెచ్ఎస్‌పై సీఎం సమీక్ష

ఎంప్లాయిస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ కమిటీని ప్రకటించే చాన్స్.. మార్గదర్శకాలు కూడా..

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున 50 మంది ఉద్యోగులకు కొత్త కార్డులు!7.5 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలకు ప్రయోజనంనేడు సీఎస్‌తో ఉద్యోగ సంఘాల భేటీ




హైదరాబాద్, మే 31 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించిన కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) ఈ నెల నుంచే అమల్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. 2లో




## ఏం జరుగుతుంది?

రాష్ట్ర రాజకీయాలు, పార్టీ తీరు తెన్నులపై చర్చ

ఖర్గేతో సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతల భేటీ

హైదరాబాద్: రాష్ట్రంలో పాలన ఎలా సాగుతుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరా తీశారు. హైదరాబాద్ మీదుగా గుల్బర్గా వెళ్తూ .. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఖర్గే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కలిశారు. 2లో



### అమెరికాలో తెలుగమ్మాయికి ప్రతిష్ఠాత్మక అవార్డు

అమెరికాలో తెలుగు విద్యార్థిని అనన్య గోలికి అరుదైన గౌరవం

కంప్యూటింగ్ రంగంలో ప్రతిభకు 'స్టేట్ ఆనరబుల్ మెన్షన్' పురస్కారం

పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన కుటుంబం

టెక్నాలజీలో బాలికలను ప్రోత్సహించే మిన్నెసోటా టెక్నాలజీ ఫౌండేషన్ ఈ అవార్డు ఇస్తుంది. 2లో




### నెల మొదట్లోనే షాక్..

## పెరిగిన వాణిజ్య సిలిండర్ ధరలు

పెరిగిన వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర

ఢిల్లీలో 19 కేజీల సిలిండర్‌పై రూ. 42 పెంపు

గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పు లేదు

హోటళ్లు, రెస్టారెంట్లపై స్వల్పంగా భారం


వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ల ధరలను ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పెంచాయి. 2లో

### వామ్మో..

## మాడిపోతున్నాం

వేడి నుంచి రక్షణ కల్పించేలా కార్మిక చట్టాల్లో మార్పులేవీ?

సలహాలు ఎవరి ప్రాణాలు?కాపాడలేవు : కార్మిక సంఘాలు



ఎండలు దడపుట్టిస్తున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాయంత్రం నాలుగు ?గంటలవరకు వేడి గాలులు, ఉక్కపోతతో పాటు అమాంతంగా సూర్యుడు తారెత్తిస్తున్నాడు. 46 డిగ్రీల నుంచి అంతకుపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటి నుంచి కాలు తీసి అడుగు బయటకు వేయలేని పరిస్థితి.

## తెలంగాణలో డిగ్రీ, పీజీ కాలేజీలకు వేసవి సెలవులు పొడిగింపు... ఎప్పటివరకు అంటే...!

తీవ్ర వడగాడ్పుల కారణంగా వేసవి సెలవులు పొడిగింపు

జూన్ 1కి బదులుగా 6, 8 తేదీల్లో తరగతులు ప్రారంభం

ఉస్మానియా, కాకతీయ సహా పలు వర్సిటీల పరిధిలో ఈ నిర్ణయం అమలు

విద్యార్థులు, అధ్యాపకులకు ఊరటనిచ్చిన యూనివర్సిటీల ప్రకటన

పరిపాలన సిబ్బంది మాత్రం యధావిధిగా విధులకు హాజరు కావాలని ఆదేశాలు



రాష్ట్రంలో తీవ్రమైన వడగాలుపుల కారణంగా తెలంగాణలోని యూనివర్సిటీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. డిగ్రీ, పీజీ కాలేజీలకు వేసవి సెలవులను జూన్ 6వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించాయి. వాస్తవానికి జూన్ 1న కాలేజీలు పునఃప్రారంభం కావాల్సి ఉండగా, తాజా నిర్ణయంతో జూన్ 6 నుంచి 8వ తేదీ మధ్య తరగతులు మొదలవుతాయి. 2లో



## ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు... అధికారికంగా ప్రకటించాలి: కవిత డిమాండ్

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై చిట్‌చాట్‌లో కాకుండా అధికారికంగా ప్రకటించాలన్న కవిత

రైతు డిస్కం పేరుతో మిగతా డిస్కంలను ప్రైవేటీకరించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణ

ఈ ప్రైవేటీకరణ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరిక

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడటం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. 2లో

## ఏం జరుగుతుంది?

రాష్ట్ర రాజకీయాలు, పార్టీ తీరు తెన్నులపై చర్చ
ఖర్గేతో సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతల భేటీ

హైదరాబాద్: రాష్ట్రంలో పాలన ఎలా సాగుతుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరా తీశారు. హైదరాబాద్ మీదుగా గుల్బర్గా వెళ్తూ.. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఖర్గే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు.. ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల గురించి వాకబు చేశారు., పార్టీ బలోపేతానికి నేతలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఖర్గే సూచించినట్టు సమాచారం.

## ఉద్యోగులకు హెల్త్ స్కీమ్.. ఈ నెల నుంచే!

హైదరాబాద్, మే 31 :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించిన కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) ఈ నెల నుంచే అమల్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. దీనికి సంబంధించిన కసరత్తు ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఈ పథకం అమలుకానున్న నేపథ్యంలో.. ట్రస్టు కమిటీని సోమవారమే ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. పథకం మార్గదర్శకాలు కూడా విడుదల చేయవచ్చని తెలిసింది. ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు, పెన్షనర్ల నుంచి ఇద్దరు ప్రతినిధులు ఈ ట్రస్ట్ సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఒకరిని ట్రస్ట్‌కు సీఈ వోగా నియమిస్తారు. ఇక ఈహెచ్ఎస్‌పై సీఎం సమీక్ష నేపథ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో ఉద్యోగ సంఘాల నేతలతో సీఎస్ రామకృష్ణారావు సమావేశం కానున్నారు.అవతరణ వేడుకల్లో 50 మందికి కార్డులు!రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 2న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగులకు కొత్త ఈహెచ్ఎస్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నట్టు సమాచారం. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమం వేదికపై 50 మంది ఉద్యోగులకు ఈహెచ్ఎస్ కార్డులు అందజేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆ రోజున సాధ్యం కాకపోతే ఈ నెల 10లోపు కార్డుల పంపిణీ మొదలవుతుందని వెల్లడించాయి. కొత్త ఈహెచ్ఎస్ అమలుకు అవసరమైన వివరాల సేకరణ ఇప్పటికే మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలన్నీ క్రోడీకరించడంపై ఆర్థిక శాఖ దృష్టిపెట్టింది. మే 31లోపు వివరాలన్నీ అప్‌లోడ్ చేయాలని గతంలోనే అన్నిశాఖలకు సర్క్యులర్ జారీ చేసింది. ఆ కసరత్తు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. ఈ వివరాల ఆధారంగానే ఈహెచ్ఎస్ డిజిటల్ హెల్త్ కార్డులు, క్యాష్‌లెస్ చికిత్స సేవలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో 7.5 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు దీనితో లబ్ధిపొందనున్నట్టు అంచనా.

**జీతాల్లో వాటా ఇప్పటికే కట్!**

కొత్త ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెలా తమ వేతనాల బేసిక్ పేలో 1.5శాతాన్ని వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. మే నెల వేతనంలో ఈ మేరకు వాటాను ఆర్థిక శాఖ కట్ చేసింది. అయితే ఈహెచ్ఎస్ అమలు, ఎంప్యానెల్ చేసిన ఆస్పత్రులు, అర్హత ప్రమాణాలు, చికిత్స ప్యాకేజీలపై మార్గదర్శకాలు విడుదల చేయకుండానే జీతాల్లో కోత ఎలా పెడతారని కొందరు ఉద్యోగుల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. తొలుత వేతనాల్లో కోతపెట్టి, పథకం ట్రస్టులో సొమ్మును జమ చేశాకే ఈహెచ్ఎ?స స్కీమ్ అమలు ప్రారంభం అవుతుందని ఉద్యోగ సంఘాల నేతలు వివరిస్తున్నారు.విధి విధానాలు లేవు.. జీవో లేదు.. జీతాల్లో కోతలా?చర్చలు జరపకుంటే ఆందోళనలు చేపడతాం.. ఉద్యోగ సంఘాల నేతల హెచ్చరిక

ఈహెచ్ఎస్ పేరుతో ఎటువంటి ముందస్తు విధి విధానాలు ఖరారు చేయకుండానే మే నెల వేతనం నుంచి బేసిక్ పేలో 1.5శాతం అప్రకటిత కోత విధించడంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎటువంటి చర్చలు, ఉద్యోగుల సమ్మతి లేకుండా, కనీసం జీవో కూడా విడుదల కాకముందే ఆర్థిక శాఖ ఏకపక్షంగా పే స్లిప్ జనరేట్ చేసి వేతన కోతకు పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్), తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్ఈయూ) విమర్శించాయి. వైద్య చికిత్స అందించే ఆసుపత్రుల జాబితా ప్రకటించకుండా, భార్యాభర్తలు-పెన్షనర్ల మినహాయిపులపై స్పష్టత ఇవ్వకుండా కోత విధించడం వల్ల ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని డీటీఎఫ్ నేతలు ఎం.సోమయ్య, టి.లింగారెడ్డి విమర్శించారు. కోత పెట్టిన మొత్తాన్ని తిరిగి ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం జీతం, పెన్షన్ అనేవి ఆర్టికల్ 300ఎ కింద ఉద్యోగి ఆస్తి పరిధిలోకి వస్తాయని, ఉద్యోగి సమ్మతి లేకుండా జీతాన్ని కోయడం ఆర్టికల్ 21, 23 ఉల్లంఘన అవుతుందని టీఎస్‌సీపీఎస్ఈయూ నేతలు స్థితప్రజ్ఞ, కల్వల్ శ్రీకాంత్ స్పష్టం చేశారు. ప్రభుత్వం చర్చలు జరపకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## వామ్మో.. మాడిపోతున్నాం

ఇలాంటి పరిస్థితుల్లో ఇంటి నుంచి కాలు తీసి అడుగు బయటకు వేయలేని పరిస్థితి. ఇక కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. భవన నిర్మాణ, ఉపాధి పనిలో ఉన్న కార్మికులు, గిగ్ వర్కర్లు ఇలా కార్మికవర్గమంతా వేడి వాతావరణానికి తట్టుకోలేకపోతోంది. పనిచేయకపోతే కూలి రాదు. దీంతో వారికి పూట గడవటం కష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు సూచనలు, సలహాలతోనే సరిపెడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి సలహాలు కార్మికులను కాపాడలేవని, కార్మిక చట్టాల్లో వేడి నుంచి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.న్యూఢిల్లీ : డబ్బున్న పెద్దలు, యాజమాన్యాలు ఎండ తగలకుండా ఎయిర్ కండీషనర్లు పెట్టుకుంటున్నారు. కానీ కార్మిక వర్గానికి మాత్రం ఎలాంటి వెసులుబాటూ ఉండటంలేదు. "వామ్మో మాడిపోతున్నాం.. మాకు నిప్పుల కొలిమి లో పనిచేయడానికి మరింత స్పష్టమైన నిబంధనలను చేర్చేలా భారతదేశ కార్మిక చట్టాలను సంస్కరించాలి" అని పలు కార్మిక సంఘాలు లిఖితపూర్వకంగా డిమాండ్ చేశాయి. ఇటీవలి సంవత్స రాలలో రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు, వేడిగాలుల కారణంగా.. యజమానులు పని గంటలను పున:ప్రణాళిక చేయాలని, కార్మికులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని కోరుతూ ప్రభుత్వ సంస్థలు సలహా లు జారీ చేశాయి. కానీ ప్రాణాంతకమైన వేడిని ఎదుర్కోవడానికి ఇది సరిపోదని కార్మికులు అంటున్నారు. "సలహాలు ఎవరినీ కాపాడలేవు. కాబట్టి వారి ప్రాణాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకునే బాధ్యత ఎవరిపైనా లేదు" అని గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ సర్వీస్ వర్కర్స్ యూనియన్ జాతీయ కోఆర్డినేటర్ నిర్మల్ గోరానా ఆవేద న వ్యక్తం చేశారు. ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉండే పరిస్థితులలో పనిచే యడం వల్ల వేడి సంబంధిత అనారోగ్యాల ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని వైద్య, ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మికులకు ఈ రకమైన ఉష్ణోగ్రతలతో వడదెబ్బకు గురికావడం ప్రాణాంతకం కావచ్చని అంటున్నారు. భారతదేశ చరిత్రలోనే అత్యంత వేడిగా నమోదైన 2024 సంవత్సరంలో.. ఉష్ణోగ్రతలు పలు రోజుల పాటు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. దీని ఫలితంగా దేశవ్యాప్తంగా 40,000కు పైగా వడదెబ్బ కేసులు నమోదయ్యాయని కార్మికులు, విశ్లేషకులు ఈ వాస్తవాన్ని గుర్తు చేస్తున్నారు.కార్మికుల కష్టాలు2024 ఏడాది దృష్టిలో ఉంచుకొని.. 2025లో జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ గిగ్, అసంఘటిత కార్మికులకు సమగ్ర సలహాలను జారీ చేసింది. ప్లాట్‌ఫామ్ కార్మికులు, తీవ్రమైన వేడి గంటలలో విరామం తీసుకున్నందుకు వేతనాలు కోల్పోవడంతో పాటు జరిమానాలు విధించబడ్డాయని, వారికి నీరు, నీడ అందుబాటులో లేదని నివేదించింది. ఉత్పాదకతలో నష్టాలను నివారించడానికి బాత్రూమ్ ఉపయోగించబోమని అమెజాన్ కార్మికులతో ప్రమాణం చేయించిన ఘటన తీవ్ర ఆందోళనలకు దారి తీసింది. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సిఫారసుల్లో గిగ్ వర్కర్లకు భద్రతా కిట్లు (యూవీ రక్షణ చొక్కాలు, ఓఆర్ఎస్) అందించడం, వేడిని బట్టి విరామాలను తప్పనిసరి చేయడం, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిని నిలిపివేయడం వంటివి ఉన్నాయి.కేవలం సిఫారుసుల వరకే సలహాలు

ఇప్పటికీ ఈ సలహాలు కేవలం సిఫారసుల రూపంలో ఉండటాన్ని యూనియన్లు వ్యతిరేకిస్తున్నాయి. "ప్లాట్‌ఫారమ్‌లను జవాబుదారీగా ఉంచడమే ఇక్కడ ముఖ్యం. వారు విశ్రాంతి పాయింట్లను ఏర్పాటు చేస్తుంటే, అవి కార్మికులకు ఎంత అందు బాటులో ఉన్నాయి , ఎంత ఉపయోగకరంగా ఉన్నాయో తనిఖీ చేయాలి. ప్రతి రెస్టారెంట్, దుకాణంలో విశ్రాంతి స్థలం, వాష్‌రూమ్‌ల కోసం ఏర్పాట్లు ఉండాలి. వాటిని అందించలేని సంస్థలతో ప్లాట్‌ఫారమ్‌లు ఒప్పందాలు చేసుకోకూడదు" అని విశ్లేషకులు చెప్తున్నారు. వేతనాల నియమావళి ప్రకారం గిగ్ వర్కర్లకు నిర్ణీత కనీస వేతనాలు చెల్లించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తు న్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్.. సలహాలకు బదులుగా... ఈ రక్షణలను చట్టబద్ధంగా అమలు చేయదగిన కనీస చర్యలుగా మార్చడం అవసరమని పేర్కొంది.

ఏప్రిల్ 21 నాటి ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ సమర్పించిన నివేదిక ప్రకారం.. సామాజిక భద్రతా కోడ్ కింద బీమా వంటి అర్హతా పథకాలతో వేడి నుంచి రక్షణ చర్యలను అనుసంధానించాలని ప్రతిపాదించాలి. "సామాజిక భద్రతా కోడ్, వేడి సంబంధిత అనారోగ్యాలు, వడగాలుల సమ యంలో ఆదాయ నష్టం, అత్యవసర వైద్య సహాయం, వేడికి గురికావడం వల్ల సంభవించే మరణాలను కవర్ చేసే ప్రమాద రక్షణ పథకాన్ని ప్రవేశపెట్టాలి" అని హీట్‌వాచ్ ప్రాజెక్ట్ అసోసియేట్ అనన్య తివారీ అన్నారు. వేడిగాలుల రోజుల్లో నమోదు చేసిన ప్రతి రెండు గంటల పనికి కనీసం 20 నిమిషాల పాటు వేతనంతో కూడిన కూలింగ్ బ్రేక్‌లను అనుమతించడం నివేదికలో చేసిన సిఫారసుల్లో ఒకటి. ప్లాట్‌ఫారమ్‌లు క్రమం తప్పని ఆడిట్‌లతో నీటి లభ్యత ప్రణాళికను నిర్వహించేలా చేయడం ద్వారా నీరు, నీడ , విశ్రాంతిని ధ్రు వీకరించదగిన ఆదేశంగా మార్చాలని కూడా సిఫారసు చేసింది. అలాగే పలు అంశాలను పేర్కొంది.వృత్తిపరమైన భద్రతా ప్రమాదాల చట్టం

పని ప్రదేశంలో ఆరోగ్యం, భద్రతను నియంత్రించే వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం , పని పరిస్థితుల (ఓఎస్‌హెచ్) కోడ్ నుంచే వేడి నుంచి రక్షణ చర్యలకు సంబంధించిన నిబంధనలు ఆదర్శవంతంగా ఉండాలి అని విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ సీనియర్ రెసిడెంట్ ఫెలో దీపా పద్మార్ అన్నారు. ఓఎస్ హెచ్ కోడ్.. ఫ్యాక్టరీ, నిర్మాణం, మైనింగ్, డాక్, కాంట్రాక్ట్ కార్మికులు , ఇతరుల హక్కులను కవర్ చేసే 13 కార్మిక చట్టాలను మిళితం చేస్తుంది. అయితే, ఇది గిగ్ వర్కర్లను చేర్చదు, వారు బదులుగా సామాజిక భద్రతా కోడ్ కింద కవరేజీని పొందుతారు.ఈ కోడ్.. ముసాయిదా నిబంధనలలో వేడికి సంబంధించిన నిబంధనలను చేర్చకపోవడం అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ ) ఒప్పందాల ఉల్లంఘనకు దారితీయవచ్చని అమెజాన్ వర్కర్స్ యూనియన్ వాదించింది. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలస్థాయిలో కార్మికులు, యూనియన్లతో సరైన సంప్రదిం పులు జరిపి, స్పష్టతనిచ్చి, అమలుపరచి, నియంత్రించకపోతే.. ఇంకా చాలామంది కార్మికులకు గాయాలు, ప్రమాదాలు, మరణాలు సంభవిస్తాయి"అని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**హీట్ యాక్షన్ ప్లాన్‌లతో అనుసంధానం**

వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారుల వంటి కార్మిక చట్టాల కింద స్పష్టమైన హక్కులు పొందని బహిరంగ ప్రదేశాలలో పనిచేసే కార్మికులను హీట్ యాక్షన్ ప్లాన్‌లలో మరింత మెరుగ్గా అనుసంధానించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. "పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా, వీధి వ్యాపారులు టార్పాలిన్లు, వస్త్రాలు, ఇతర సామగ్రిని ఉపయోగించి తాత్కాలిక నీడను ఏర్పాటు చేసుకోవలసి వస్తోంది. అయితే, ఈ అవసరమైన సర్దుబాటు చర్యలకు తరచుగా స్థానిక అధికారుల నుంచి ఆక్రమణల పేరుతో తొలగింపు చర్యలు, సరుకుల జప్తు, వేధింపులను ఎదుర్కొంటున్నారు" అని నేషనల్ హాకర్స్ ఫెడరేషన్ పేర్కొంది. హీట్ యాక్షన్ ప్లాన్‌లలో వీరిని ప్రాధాన్య భాగస్వాములుగా చేర్చడం ద్వారా ఇటువంటి కఠిన చర్యలను ఆపవచ్చని సూచించింది.

**లేబర్?కోడ్‌లలో? లేని స్పష్టత**

ఉష్ణోగ్రతలో ప్రతి డిగ్రీ పెరుగుదల వార్షిక కర్మాగారాల ఉత్పత్తిని, కార్మికుల ఉత్పాదకతను రెండు శాతం చొప్పున తగ్గిస్తుందని అంచనా. కానీ భారతదేశ కార్మిక చట్టాలు ఈ ప్రభావాలకు అనుగుణంగా మారలేదని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. 2020లో దేశంలో అనేక కార్మిక చట్టాలను... వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్ ,వృత్తిపరమైన భద్రత కోడ్ అనే నాలుగు విభిన్న కోడ్‌లుగా ఏకీకృతం చేశారు. ఈ పేరుతో అనేరక కార్మిక హక్కులను కాలరాశారు. అయితే, తీవ్ర వాతావరణ పరిస్థితులు ఉన్న రోజులలో కార్మికులకు ఎలాంటి రక్షణ కల్పించాలనే దానిపై ఈ కోడ్‌లు నిర్దిష్టంగా పేర్కొనలేదు. అయితే ఆరోగ్య, భద్రతా రక్షణ చర్యలలో వేడిని కూడా చేర్చడమే దీర్ఘకాలిక నివారణ చర్యలకు తదుపరి ముందడుగు అని అమెజాన్ ఇండియా వర్కర్స్ అసోసియేషన్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-?బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, నేషనల్ హాకర్స్ ఫెడరేషన్‌తో సహా మూడు కార్మిక సంఘాలు తమ అధికారిక నివేదికలలో పేర్కొన్నాయి.

**తెలంగాణలో గణాంకాలు ఇలా..**

2024లో తెలంగాణ గిగ్ , ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్, హీట్‌వాచ్ సంయుక్తంగా నిర్వహించిన ఒక సర్వే ప్రకారం...51.81 శాతం మంది పనిచేస్తున్నప్పుడు వడదెబ్బకు గురయ్యారు. 18.07 శాతం మంది ఎండదెబ్బ, ఇతర చర్మ సమస్యలను ఎదుర్కొన్నారు. 27 శాతం మంది డీహైడ్రేషన్ లక్షణాలను అనుభవించారు. కాగా ప్రస్తుతం అమలులో ఉన్న 2019 వడగాలుల మార్గదర్శకాలలోని లోపాలను కార్మిక సంఘాలు, లాభాపేక్షలేని సంస్థలు, కార్మిక హక్కుల పరిశోధకులు ఎత్తి చూపిన తర్వాత, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ తన 2025 సలహా పత్రాన్ని ప్రచురించింది. ఆ మార్గదర్శకాలు ఎక్కువగా నీడ, నీరు అందించడం వంటి తాత్కాలిక చర్యలను మాత్రమే సూచించడం గమనార్హం.

## ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు... అధికారికంగా ప్రకటించాలి: కవిత డిమాండ్

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై చిట్‌చాట్‌లో కాకుండా అధికారికంగా ప్రకటించాలన్న కవిత
రైతు డిస్కం పేరుతో మిగతా డిస్కంలను ప్రైవేటీకరించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణ
ఈ ప్రైవేటీకరణ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరిక

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడటం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయానికి మీటర్లు బిగించేది లేదని కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలతో ముందుకెళుతున్నాయని ఆమె మండిపడ్డారు.

రాష్ట్రంలో కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కవిత ఆరోపించారు. ఈ పేరుతో మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కుట్రను అడ్డుకోవడానికి అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరించారు. అదేవిధంగా, కేంద్రం తీసుకొచ్చిన కొత్త సోలార్ జీవో కేవలం బడా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుందని ఆమె విమర్శించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును దసరా నాటికి ప్రతిపాదించకపోతే, తాను పాదయాత్ర చేపడతానని కవిత హెచ్చరించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 18 రోజుల పసికందు చేయి కోల్పోయిన ఘటనపై కవిత తీవ్రంగా స్పందించారు. ఇది చాలా దారుణమని, దీనికి ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులే బాధ్యత వహించాలన్నారు. ఆ చిన్నారి పేరిట ప్రభుత్వం రూ.25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

## నెల మొదట్లోనే షాక్.. పెరిగిన వాణిజ్య సిలిండర్ ధరలు

పెరిగిన వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర
ఢిల్లీలో 19 కేజీల సిలిండర్‌పై రూ. 42 పెంపు
గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పు లేదు
హోటళ్లు, రెస్టారెంట్లపై స్వల్పంగా భారం



వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ల ధరలను ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పెంచాయి. జూన్ 1 నుంచి ఈ కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ. 42 పెరగడంతో, దాని చిల్లర ధర రూ. 3,113.50కి చేరింది. అయితే, గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడం సామాన్య ప్రజలకు ఊరటనిచ్చే విషయం.

ఈ ధరల పెంపు ఇతర నగరాల్లోనూ వర్తిస్తుంది. కోల్‌కతాలో 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 53.50 పెరిగి రూ. 3,255.50కి చేరుకుంది. వీటితో పాటు ఢిల్లీలో 5 కేజీల ఫ్రీ ట్రేడ్ ఎల్పీజీ (ఎఫ్టీఎల్) సిలిండర్ ధర కూడా రూ. 11 పెరిగి రూ. 821.50గా నమోదైంది.

అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతినెలా జరిగే సమీక్షలో భాగంగా ఈ స్వల్ప పెంపు చోటుచేసుకుంది. గత మే నెలలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్‌పై ఏకంగా రూ. 993 పెంచిన విషయం తెలిసిందే. ఆ భారీ పెంపుతో పోలిస్తే తాజా వడ్డన చాలా తక్కువ. మరోవైపు, సబ్సిడీ కింద ఇచ్చే 14.2 కేజీల డొమెస్టిక్ సిలిండర్ ధరను ఢిల్లీలో రూ. 913 వద్ద స్థిరంగా ఉంచారు.

తాజా పెంపుతో హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య సంస్థలపై నిర్వహణ భారం స్వల్పంగా పెరగనుంది. ఇదిలా ఉండగా, సబ్సిడీ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, పక్కదారి పట్టించడాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం తనిఖీలను ముమ్మరం చేసింది.

## తెలంగాణలో డిగ్రీ, పీజీ కాలేజీలకు వేసవి సెలవులు పొడిగింపు... ఎప్పటివరకు అంటే...!

తీవ్ర వడగాడ్పుల కారణంగా వేసవి సెలవులు పొడిగింపు
జూన్ 1కి బదులుగా 6, 8 తేదీల్లో తరగతులు ప్రారంభం
ఉస్మానియా, కాకతీయ సహా పలు వర్సిటీల పరిధిలో ఈ నిర్ణయం అమలు
విద్యార్థులు, అధ్యాపకులకు ఊరటనిచ్చిన యూనివర్సిటీల ప్రకటన
పరిపాలన సిబ్బంది మాత్రం యథావిధిగా విధులకు హాజరు కావాలని ఆదేశాలు

రాష్ట్రంలో తీవ్రమైన వడగాలుపుల కారణంగా తెలంగాణలోని యూనివర్సిటీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. డిగ్రీ, పీజీ కాలేజీలకు వేసవి సెలవులను జూన్ 6వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించాయి. వాస్తవానికి జూన్ 1న కాలేజీలు పునఃప్రారంభం కావాల్సి ఉండగా, తాజా నిర్ణయంతో జూన్ 6 నుంచి 8వ తేదీ మధ్య తరగతులు మొదలవుతాయి.

ఉస్మానియా, పాలమూరు, తెలంగాణ, కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలోని క్యాంపస్, అనుబంధ కాలేజీలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. ఉస్మానియా, పాలమూరు, తెలంగాణ వర్సిటీలు సెలవులను జూన్ 6 వరకు పొడిగించగా, జూన్ 7 ఆదివారం కావడంతో జూన్ 8న కాలేజీలు తెరుచుకుంటాయి. మరోవైపు, కాకతీయ, శాతవాహన వర్సిటీలు జూన్ 5 వరకు సెలవులు ప్రకటించి, జూన్ 6న తరగతులు ప్రారంభించనున్నాయి.

రాష్ట్రంలో కొనసాగుతున్న తీవ్రమైన వేసవి పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూనివర్సిటీలు తమ సర్క్యులర్లలో పేర్కొన్నాయి. అయితే, ఈ సెలవులు విద్యార్థులు, టీచింగ్ సిబ్బందికి మాత్రమే వర్తిస్తాయి. ప్రిన్సిపాల్స్, పరిపాలన బాధ్యతల్లో ఉన్న సిబ్బంది యథావిధిగా విధులకు హాజరు కావాలని స్పష్టం చేశాయి.

ఇప్పటికే రాష్ట్రంలో పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు పొడిగించిన విషయం తెలిసిందే. అధ్యాపక సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ గవర్నమెంట్ కాలేజెస్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ తెలిపింది. వాతావరణ శాఖ పలు జిల్లాలకు వడగాలుపుల హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో, ఈ అదనపు సెలవులు విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిస్తున్నాయి.

## పుష్పలంకరణ -ఓడినింపు వేడుక మహోత్సవంలో పాల్గొన్న తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**చింతకాని మే 31 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

చింతకాని మండల పరిధిలో నాగులవంచ గ్రామంలోని శ్రీవంకాయలపాటి రామయ్య గారి ఫంక్షన్ హాల్ నందు తిర్లాపురం గ్రామానికి చెందిన గోదా రామారావు -- సరిత దంపతులు, కుమార్తె సుష్మా స్వరాజ్ పుష్పలంకరణ -ఓడినింపు వేడుక మహోత్సవంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని చిన్నారులను అక్షింతల వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీర బాబు, తిర్లాపురం బిఆర్ఎస్ నాయకులు గోగుల నరసింహారావు, బండి రామారావు, గోద రవీందర్,బండి సైదులు, స్వర్ణ కంటే నాగేశ్వరావు, గోదా ప్రసాదు, గోదా వెంకన్న, గోద వీరేందర్, గోదావీరబాబు, బండి గోపీనాథ్,బండి యాకోబ్, రెడ్డి బోయిన రామారావు , చింతల రామకృష్ణ, మడిపల్లి గోపి లాల్,మడిపల్లి రామకృష్ణ , మడిపల్లి మంగరావు,మడిపల్లి పెంటయ్య, మరీదు భూపతి రావు, మరీదు రామ్ - లక్ష్మణ్ గోగుల పెంటయ్య, గోగుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన నిమ్మ తోట.. రైతు ఆవేదన



**తిరుమలాయపాలెం మే 31 ( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి**

తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామపంచాయతీ శివారు బంధం పల్లి శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. పక్కనే ఉన్న పొలంలో మొక్కజొన్న పంట అవశేషాలను కాల్చేందుకు రైతు నిప్పు పెట్టగా, ఆ మంటలు గాలికి వ్యాపించి సమీపంలోని నిమ్మ తోటను అంటుకున్నాయి. దీంతో ఏడు సంవత్సరాలుగా ఎంతో కష్టపడి పెంచుకున్న నిమ్మ చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి.నిమ్మ తోట యజమాని కోడి లింగయ్య తనకు భారీ నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా చెమటోడ్చి పెంచుకున్న తోట కళ్లముందే కాలిపోవడంతో కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైందన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తనకు తగిన నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.అయితే, మొక్కజొన్న అవశేషాలకు నిప్పు పెట్టిన రైతు లు మాత్రం "నేను నా చేనులోనే నిప్పు పెట్టాను, తోట కాలిపోవడానికి నాకేం సంబంధం లేదు" అంటూ బాధ్యతను నిరాకరిస్తున్నట్లు సమాచారం.

సమాచారం అందుకున్న కోడి లింగయ్య తన తోటి స్థానికులతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే నిమ్మ తోటలోని పలు చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే ఆవేదనతో తిరుమలాయపాలెం చేరుకొని పోలీస్ స్టేషన్లో సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు తెలిపినారు.వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతుకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనతో రైతులు పంట అవశేషాలను కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే ఇతర రైతులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించినప్పటికీ మండలంలోని రైతులు ప్రతి ఒక్కరూ అధికారులు సూచనలు పాటించాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

## గేదలు తప్పిపోయినవి దయచేసి ఆచూకీ తెలపగలరు



**చింతకాని మే 31 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన షేక్. ఏసుబాబు కు సంబంధించిన ఏడు గేదలు ఉన్నాయి మే 29 తేదీన నుండి ఇంటికి రాలేదు.మూడు గేదలకు తెల్ల ముట్టతాడు. మూడు గేదలకు మెడలో తాడు ఉన్నవి. రెండు దున్నపోతులు ఒక చిన్న దూడ కలదు. చింతకాని మండల పరిధిలో 26 గ్రామాలలో ఎవరైనా చూసినవారు ఉంటే ఈ కింది నెంబర్లకు సమాచారం 8096414668 లేదా 9701833776, అందించగలరని మా యొక్క ప్రార్థన!

## మరణించిన కుటుంబాలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా10000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం..

**తిరుమలాయపాలెం మే 31 ( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

మండలంలోని కాకరవాయి గ్రామపంచాయతీలో గత సంవత్సరం నవంబర్ నెల నుండి ఏప్రిల్ నెల2026 వరకు ,"మరణించిన" కుటుంబాలకు 10,000/- రూపాయలను పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా అందించే ఈ చిన్న సహాయం కొంతమంది పేద కుటుంబాలలో వెలుగులు నింపుతుందని చేయూతనిస్తుందని రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయలేని పనిని పొంగినేటి శ్రీనివాసరెడ్డి తన పియస్సార్ ట్రస్టు ద్వారా నియోజకవర్గం లో ఏ కుటుంబంలో వ్యక్తి చనిపోయిన తన వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని ఈ ఆర్థిక సాయం ద్వారా పేదవాడికి సహాయం చేయటంలో ఎప్పుడూ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ముందుంటారని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కట్యూరి శ్రీనివాసరెడ్డి, వనవాసం నరేందర్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ వార్డు మెంబర్ కొత్తపెల్లి ఉష, ప్యాక్స్ మాజీ డైరెక్టర్ గుండాల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు కొత్తపెల్లి మల్లయ్య, మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ ,కొత్తపెల్లి నాగన్న, గుండెబోయిన శ్రీశైలం,



కొత్తపల్లి సురేష్, గుండాల మహేష్, కొత్తపెల్లి రవి, నల్లగట్టు కిరణ్, నల్లగట్టు ప్రభాకర్, నల్లగట్టు మల్సూరు, నల్లగట్టు నగేష్, దామెర్ల కృష్ణ ,బోర దేవేందర్ గుండెబోయిన అనిల్, దండ లింగయ్య, మోర రమేష్, కొత్తపెల్లి జైల్ కృష్ణ, గంట్ల. రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు దోనెపెల్లి వినోద్ కుమార్, మక్కాల.శివశంకర్, వీరబోయిన. జనార్ధన్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆదుకోండి....

**-పోతగాని పుల్లారావు...**

**చింతకాని మే 31 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు కుటుంబానికి ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు.కొంతకాలం క్రితం సంభవించిన వరదల సమయంలో నాగేశ్వరరావు తన భార్యతో కలిసి బండిపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డారు. ఈ ఘటనలో ఆయన భార్య తీవ్ర గాయాల పాలై మృతి చెందగా, నాగేశ్వరరావు చేతికి తీవ్ర గాయమై విరిగిపోయింది. అనంతరం శస్త్రచికిత్సలు నిర్వహించినప్పటికీ చేయి పూర్తిస్థాయిలో కోలుకోలేదు. భార్యను కోల్పోయి, ఇద్దరు చిన్నారుల బాధ్యతలతో పాటు ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు.ఇటీవల ఈ కుటుంబం దయనీయ



పరిస్థితిపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని రేపల్లెవాడ గ్రామానికి చెందిన పోతగాని పుల్లారావు ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న డాక్టర్ సృజన్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి తన వంతు సహాయం అందించేందుకు ముందుకొచ్చారు.

ఈ నేపథ్యంలో డాక్టర్ అల్లాడి సృజన్ స్వయంగా రామకృష్ణాపురం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మూడు నెలలకు సరిపడా బియ్యం, కందిపప్పు, పల్లీలు, సబ్బులు తదితర నిత్యావసర సరుకులను అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ అల్లాడి సృజన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా తనకు చేతనైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అలాగే నాగేశ్వరరావు చిన్న కుమారుడి విద్యాభ్యాసానికి కూడా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్తు కల్పించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రామారావు, రేపల్లెవాడ గ్రామానికి చెందిన సామినేని ఫణీందర్, ప్రశాంత్, కళ్యాణ్‌తో పాటు రామకృష్ణాపురం గ్రామ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

**గ్రామ దీపికల నిరసన దీక్షకు బీఆర్ఎస్ పార్టీ సంఘీభావం బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న**

**తిరుమలాయపాలెం మే 31 ( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వివోఏలు చేపట్టిన నిరాహార దీక్షకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్షా శిబిరాన్ని సందర్శించి గ్రామ వివో ఏ లకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా భాషబోయిన వీరన్న మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామ వివోఏల



న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రభుత్వం గ్రామ వివోఏల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి, వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. గ్రామ దీపికలు నిరసన దీక్షకు గ్రామ దీపికల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న , మాజీ పీఏసీఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల కృష్ణ , శుద్ధవాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి గారు, గోల్ తండా ఉపసర్పంచ్ చందు షేక్, బాలాజీ నగర్ తండా సర్పంచ్ బద్రు , పార్టీ నాయకులు కొవ్వూరి సందీప్ రెడ్డి పోలెపొంగు వెంకటేశ్వర్లు, పోలెపొంగు రామచంద్రు, వనవాసం వెంకట్ రెడ్డి, పల్లి ప్రణయ్ , పల్లి నవీన్ గోవింద వెంకటేశ్వర్లు వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా పోలిశెట్టి అరుణ మెట్టు స్వరూపు రాణి ఎం స్రవంతి మేకల కృష్ణవేణి బొడ్డు కుసుమ గోపోజి ఉపేంద్ర పోలూరి విజయలక్ష్మి, మండాది కళమ్మ , గుంటి ధనలక్ష్మి, సామినేని కరుణ, గద్దల జ్యోతి, విజయ, లలిత, శ్రావణి, స్రవంతి, జయ, కుమారి, మంజుల, బి జయ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహణ

**తిరుమలాయపాలెం మే 31 ( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల మాజీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి తాతా మధుసూదన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తాతా మధుసూదన్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న , మాజీ పీఏసీఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల కృష్ణ , శుద్ధవాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి గారు, గోల్ తండా ఉపసర్పంచ్ చందు షేక్, బాలాజీ నగర్ తండా సర్పంచ్ బద్రు , పార్టీ నాయకులు కొవ్వూరి సందీప్ రెడ్డి పోలెపొంగు వెంకటేశ్వర్లు, పోలెపొంగు రామచంద్రు, వనవాసం వెంకట్ రెడ్డి, పల్లి ప్రణయ్ , పల్లి నవీన్ బొల్లికొండ రమేష్, మల్లయ్య, బానోత్ రమేష్, అశోక్, శంకరబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి స్థల పరిశీలన.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 31.

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని యాదవ కులస్తుల ఆరాధ్య దైవం కులదేవత అయిన గంగమ్మ తల్లి దేవాలయం నిర్మాణం చేయుట కొరకు సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ గ్రామస్తులు కోరగా స్పందించిన సర్పంచ్ దేవాలయం నిర్మాణం కొరకు కావలసిన భూసేకరణ కొరకు వీసం రామ్మూర్తి అడగ్గ వారి సొంత స్థలమైన గుట్టపైన ఉన్న భూమిని దానం చేయుటకు అంగీకరించారు.గుడి నిర్మాణ స్థలాన్ని సర్పంచ్, గ్రామస్తులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు, సర్పంచ్ పాల్గొని భూదాత వీసం రామ్మూర్తిని అభినందించారు.ఈ కార్యక్రమంలో చిన్నబోయిన వెంకన్న, పరిటాల సురేష్,ఎర్రగడ్డ రాజు,చిర్ర లింగయ్య,చిర్ర కొండలరావు,ఎర్రగడ్డ వెంకన్న,చిర్ర మల్లేశం,ఎర్రగడ్డ శ్రీను,చిన్నబోయిన శీను,పరిటాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పర్యవేక్షించిన సర్పంచ్.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 31.

బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో ఐటీడీఏ ద్వారా బానోత్ జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమానికి సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,షేక్ అబ్జల్,గుగులోత్ అమర్సింగ్, వార్డు సభ్యులు ఉపసర్పంచ్ చుంచు మమత,చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా అశోక్, గుగులోత్ భద్రు నాయక్,సపవత్ అనిత రాందాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ మహేష్ నాయక్,గంగవత్ రాంకీ నాయక్, కొత్తపల్లి సీతారాములు,గుగులోత్ మంగీలాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి మనస్వి,ఉద్యాన్ ను ఆశీర్వదించిన సర్పంచ్.



**-బొల్లి జయంతి వెంకటకృష్ణ.**

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 31.

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీలోని నీహా కన్వెన్షన్ హాల్ లోని నరేష్ హెయిర్ స్టైల్ యజమాని ఏలూరి నరేష్ వసుమతి దంపతుల కూతురు కుమారుడు నూతన వస్త్రాలంకరణ,పంచ కట్టు వేడుకకు సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ హాజరై చిన్నారుల ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్ సతీష్,తునికిపాటి నాగేందర్ అనుష,షైక్ హిమాం,తునికి పాటి క్రాంతి భవాని,షేక్ సైదులు ఎలగోటి సునీల్ యాదవ్ పంజలా వెంకటేష్ వాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు.


## సరస్వతి అంత్య పుష్కరాలు -- భక్తులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు

భూపాల పల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 01:

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఈరోజు కాలేశ్వరానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లలోని భక్తులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ పర్యవేక్షించడం జరిగింది. పుష్కర ఘాట్, త్రివేణి సంగమం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ స్వయంగా డ్రోన్ సహాయంతో పరిస్థితిని పర్యవేక్షించి భక్తుల సంఖ్యను అంచనా వేయడం జరిగింది.

# గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా అర్ధరాత్రి పోలీసుల వేట...





బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 31.

జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సర్కిల్ పరిధిలో గంజాయి వినియోగానికి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు,యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు సీఐ రవీందర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గస్తీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రశాంత్ బాబు,సిబ్బందితో కలిసి అర్ధరాత్రి వేళల్లో గంజాయి వినియోగానికి ఆస్కారం ఉన్న అనుమానిత ప్రాంతాలు,నిర్మానుష్య ప్రదేశాలు,గ్రామాల శివార్లు, అటవీ ప్రాంతాలు,చెట్ల పొదలు,ఖాళీ స్థలాలు,జనసంచారం తక్కువగా ఉండే అంతర్గత ప్రాంతాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.సీఐ,ఎస్ఐ సివిల్ డ్రెస్సుల్లో ప్రత్యేక వాహనాలపై అనుమానిత ప్రాంతాల్లో రహస్య గస్తీ నిర్వహిస్తూ గంజాయి సేవించడం,విక్రయించడం,రవాణా చేయడం వంటి కార్యకలాపాలపై నిఘా పెట్టారు.అదేవిధంగా గుంపులుగా సమావేశమవడం,వికృతంగా ప్రవర్తించడం,రహస్య ప్రదేశాల్లో గుమికూడటం వంటి చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ ఎల్.రవీందర్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే మత్తు పదార్థాలకు బానిసైన యువతకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గంజాయి వినియోగదారులు ,విక్రయదారులు,సరఫరాదారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని సీఐ పేర్కొన్నారు.అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసు హెల్ప్‌లైన్ 8712656999 కు సమాచారం అందించాలన్నారు.

# సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యునిగా పగిడికత్తుల నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక పలువురి అభినందనలు

నేలకొండపల్లి మే 31 ప్రజా వేదిక న్యూస్ :

నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పగిడికత్తుల నాగేశ్వరరావు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యునిగా తిరిగి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఆల్ హమాలి ఫెడరేషన్ సిఐటియు నాలుగోవ రాష్ట్ర మహాసభలు జనగామలో జిల్లాలో జరిగాయి. ఈ సందర్భంగా రెండవసారి తనను రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నట్లు పగిడికత్తుల నాగేశ్వరరావు తెలిపారు. నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాలలో హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్టుగానే ఆల్ హమాలీ కార్మికులకు కూడా ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర



వ్యాప్తంగా 7,26,450 మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన సంక్షేమ బోర్డు లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతుందన్నారు. హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ సంక్షేమ బోర్డులు సాధించేంతవరకు ఉద్యమిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో హమాలీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కేల సంక్షేమ బోర్డు ఏర్పాటుకై అవసరమైన ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, పని గంటల భారాన్ని తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు పెన్షన్ సౌకర్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఉద్యమించనున్నట్లు ఆయన తెలిపారు.

# వివో ఏ ల సమ్మెకు ఉద్యమాలకు ఏ ఐ టి యు సి పూర్తిసస్థాయిలో మద్దతు..

తల్లాడ మే 30 ప్రజావేదిక న్యూస్.

గ్రామ దీపికల న్యాయమైన డిమాండ్స్ ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలానీ వివో ఏ ల ఏఐటీయూసీ అనుబంధం ఖమ్మం జిల్లా నాయకులు మంకెన కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివోఏ లు తమ సమస్యలను పరిష్కరించాలని గత 9వ రోజులుగా ఏం తల్లాడ మండల కేంద్రంలో లో దీక్ష చేస్తున్నారు. వారి దీక్ష శిబిరాన్ని సదర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా మంకెన కృష్ణ మాట్లాడుతూమాట్లడుతూ వివోఏ లు వారు పడుతున్న కష్టానికి తగిన వేతనం ఇవ్వాలని 26000 నెలకి ఇవ్వాలన్నారు. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా 20 లక్షలు ఇవ్వాలని మరియు వారికి ఇబ్బంది కలిగించే మిగతా



డిమాండ్స్ నీ ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మీ న్యాయమైన డిమాండ్స్ సాధనలో మీ మీ పోరాటానికి అన్ని రకాలుగా సహయ సహకారాలు అందిస్తుందని వారు చెప్పారు ఈ సంగిబావంలో మరియు తల్లాడ మండల అధ్యక్షులు సుజాత మండల ప్రధాన కార్యదర్శి భాను శ్రీ మండల కోశాధికారి , వి కళావతి ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి . అనసూర్య, తల్లాడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ ప్రసన్న, మండల గౌరవ అధ్యక్షురాలు విజయలక్ష్మి, తో పాటు తల్లాడ మండలంలో అన్ని గ్రామాల లు దీక్షలో పాల్గొన్నారు.